సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 25 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 02.05.2025 |
|---|---|---|---|---|




3 లో

## పోరాటాలతోనే హక్కుల సాధన

- సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి
- ఘనంగా మేడే ఉత్సవాలు

పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని సీపీఎం జిల్లా కారదర్శి మోకు కనకారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యటాల సోమన్న పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## కేంద్రాల వద్ద అలర్ట్‌గా ఉండాలి

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2 లో



### జనగామ నూతన
## డీఈవోగా భోజన్న

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కూతన డీఈవోగా భోజన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన భోజన్నను కలెక్టర్ అభినందించారు.





# కొనుగోలు కేంద్రాల వద్ద అలర్ట్‌గా ఉండాలి


- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలో, అలాగే రాజవరం గ్రామ పంచాయతీల్లో ఎంపీసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం రాగానే, కాంటాలు త్వరగా పూర్తిచేసి, వేగవంతంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఎక్కువ రోజుల వరకు కేంద్రాల్లోనే నిల్వ చేయకూడదని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంటవెంటనే వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం స్థానిక మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీలో



గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పీహెచ్సీలో నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల వైద్య సేవల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని, మండల పరిధిలో గల 8 ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని, రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఎంఏఓ నజీరుద్దీన్, ఏపీఎం రమేష్, వైద్యాధికారి కుషాలి, వైద్య సిబ్బంది ఉన్నారు.





## కులగణన నిర్ణయం హర్షణీయం

**జనగామ, మన చౌరాస్తా :** దేశ వ్యాప్తంగా చేపట్టనున్న జన గణనతో పాటు కుల గణన ప్రక్రియను వేగవంతం చేయాలని ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కేంద్రంపై పోరాటం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేసేందుకు నిర్ణయించడంపై కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా గురువారం జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయంలో కార్యకర్తలు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇది ఏడాదిన్నరలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ బన్సీ నాయక్, టౌన్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధగాని కృష్ణ, తుపాకుల రాములు, వివిధ వార్డు అధ్యక్షులు మిద్దె పాక స్టాలిన్, మంతపురి ప్రకాష్, భూష పర్వతాలు, ఉల్లెంగుల మధు, ఎండి అర్షద్, సోషల్ మీడియా నాంపల్లి అశోక్, శేఖర్ యాదవ్, అరవింద్ గౌడ్, నాయకులు బిరు సత్యనారాయణ, భక్క శ్రీనివాస్, బృంగి భాస్కర్, మేర్తాల ప్రభాకర్, నిడిగొండ చంద్రం, మహిళా పట్టణ అధ్యక్షులు ఇస్తారు శ్రీలత, అండాలు, నవనీత, రాయిని రవికుమార్, ముక్కెర యాదగిరి, బండ సిద్ధప్ప, బబ్బూరి సత్తయ్య పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు షురూ

జనగామ టౌన్, మన చౌరాస్తా : జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్టన్ గ్రౌండ్ లో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం షురూ అయ్యాయి. మంగళంపల్లి రాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్స కార్యక్రమానికి బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డాక్టర్ రాజమౌళి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ ఆర్టీఏ మెంబర్ చిలివేరు అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో 10 గ్రామాలు దత్తత తీసుకొనుట ప్రక్రియలో భాగంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, దేశాభివృద్ధి జరగాలంటే వ్యక్తి అభివృద్ధి జనగాలని నమ్ముతూ విలువలు, నైపుణ్యం జల యువతను, విద్యార్థులను ఎర్త్ ఫౌండేషన్ తయారు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ఎర్త్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. రాబోయే రోజుల్లో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు , సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, వీఎస్ఎఫ్ అధ్యక్షుడు నల్ల రాహుల్, ప్రెస్టన్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్, ఉద్యమకారుడు యాసరపు కర్ణాకర్, ప్రపంచ రికార్డు హోల్డర్ మహ్మద్ అబ్బాస్, రుద్ర, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాలతోనే హక్కుల సాధన

## సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

## ఘనంగా మేడే ఉత్సవాలు

**జనగామ, మన చౌరాస్తా :** పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని, దేశంలో ప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కోసం పోరాడుదామని సీపీఎం జిల్లా కారదర్శి మోకు కనకారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యటాల సోమన్న పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో వాడ వాడ న వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేసి మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి నెహ్రూ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కామాక్షి ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కనకారెడ్డి, సోమన్న పాల్గొని మాట్లాడారు. అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దుయ్యే వరకు పోరాడి వేలది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే 1 మే డే దినోత్సవం అని తెలిపారు. సమస్త ప్రజలకు మేడే శుభాకాంక్షలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం బ్రిటిష్ కాలం నాటి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సిఐటియు, సిపిఎం నిరంతరం కర్మిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని తెలిపారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ




బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, వీఓఏ మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి ఉపేందర్, బిట్ల గణేష్, ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, బూడిద ప్రశాంత్, మంగ బీరయ్య, బోట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, నాయకులు ఎండి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఆదినారాయణకు 'భాషా' పురస్కారం

**హైదరాబాద్, మన చౌరాస్తా :** పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో భారతీయ భాషా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ భాషా సన్మాన్ యువ పురస్కారం 2025 కార్యక్రమంలో తెలుగు భాష నుంచి డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అనురాధ లోహియా అవార్డును బహూకరించారు. భారతీయ భాషలు, సాహిత్యంలో కృషి చేసిన యువ పరిశోధకులు, రచయితలను సత్కరించే ఈ కార్యక్రమంలో డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ సేవలను కొనియాడారు. ప్రొఫెసర్ అనురాధ లోహియా మాట్లాడుతూ, "ఈ యువ అవార్డు గ్రహీతలు భావి సమాజ చైతన్యానికి మార్గదర్శకులు. వీరి సాహిత్య కృషి భారతీయ భాషల సంరక్షణ, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తుంది," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ భాషా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కుసుమ్ ఖేమాని, డైరెక్టర్ శ్రీశంభునాథ్, ఉపాధ్యక్షులు ప్రదీప్ చోప్రా, సుశీల్ కాంతి తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (పార్ట్‌టైమ్)గా సేవలందిస్తున్నారు. కవిగా, రచయితగా గుర్తింపు పొందిన వీరు హైదరాబాద్ సెంట్రల్



యూనివర్సిటీ నుండి దళిత ఆత్మకథలపై డాక్టరేట్, ఆచార్య కొలకలూరి ఇనాక్ 'ఆది ఆంధ్రుడు' కావ్యంపై ఎం.ఫిల్ పూర్తిచేశారు. 'నానీల సుగుంధం' పేరుతో కవితా సంపుటిని ప్రచురించిన ఆయన, యుజిసి కేర్ లిస్టెడ్ పరిశోధన పత్రికలతో పాటు దిన, మాస పత్రికల్లో అనేక వ్యాసాలు, కవితలు రాశారు. తెలుగు భాష, సాహిత్యంలో ఆదినారాయణ చేస్తున్న కృషి యువతకు స్ఫూర్తిదాయకమని, ఈ అవార్డు వారి పరిశోధన, సాహిత్య సేవలకు గుర్తింపుగా నిలుస్తుందని భారతీయ భాషా పరిషత్ పేర్కొంది.



# స్పందనను సన్మానించి కాంగ్రెస్ నాయకులు

**బచ్చన్నపేట , మన చౌరాస్తా :** బచ్చనపేట మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన పల్లపు రామకృష్ణ రెండవ కూతురు పల్లపు స్పందన నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాలలో మండల మొదటి ర్యాంక్, మొదటి కూతురు పల్లపు తేజస్విని ఇంటర్మీడియట్ లో 986 మార్కులు సాధించిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు శాలువ సన్మానించారు. అలాగే కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్త కొప్పురపు జయ ప్రకాష్ రెడ్డి నగదు బహుమతి అందజేశారు. భవిష్యత్తులో ఇలాగే మంచి చదువులు చదివే విద్యార్థులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ సహాయ సహకారాలు అందించడానికి ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, చల్ల రమేష్ రెడ్డి, చల్ల సురేందర్ రెడ్డి, ఇజ్జగిరి పరుశురాములు, ఇజ్జగిరి కరుణాకర్, ఇజ్జగిరి నరేష్, గౌరారం సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



# పుస్తెమట్టెల అందజేత

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వపూర్ ఆమ్లెట్ గ్రామమైన జయాలలో గిద్దల పుష్ప, నరసయ్యల కుమార్తె రాణి వివాహ మహోత్సవానికి వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా పుస్తెమట్టెలను అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మరికూకు బాలయ్య, గిద్దెల కర్ణాకర్, రాకేష్, ప్రశాంత్, భాస్కర్, క్రాంతి, అరవింద్, కుమార్ రాజు, హరిబాబు భగన్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ పోరాట ఫలితమే కులగణన నిర్ణయం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా చేసిన పోరాట ఫలితంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు.

# wanted

## విలేకరులు కావలెను







మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

**manachourasta@gmail.com**

**8555800812** **9676400812**

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

*The Complete News way*